క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ


ప్రవీణ్‌కుమార్ ఎస్సై

వర్ధన్నపేట : వర్ధన్నపేట ఎస్సైగా ప్రవీణ్‌కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన రామారావు హనుమకొండ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు. కాగా వీఆర్‌లో ఉన్న ప్రవీణ్‌కుమార్ వర్ధన్నపేట ఎస్సైగా బదిలీపై వచ్చి రామారావు నుంచి సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ శాంతిభద్రతలను కాపాడేందుకు అందరు సహకరించాలని కోరారు.

నియామకం


విజయరామరాజు అధ్యక్షుడు

చెన్నారావుపేట : తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడిగా హంస విజయరామరాజును నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు పొన్నం మొగిళి సోమవారం తెలిపారు. అనంతరం విజయరామరాజు మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

'అంగన్‌వాడీ'లో సీమంతం



నర్సంపేట : నర్సంపేటలోని అంగన్‌వాడీ కేంద్రం-4లో సోమవారం అంగన్‌వాడీ-బడి బాట, కిశోర బాలికలకు చిరుధాన్యాలపై అవగాహన, గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ నల్లా భారతి మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ గౌసియా, ఆయా సునీత, తహరీం, చిందం శ్రావణి, రవ్య శ్వేత, అనిత, ఏఎల్ఎంఎస్‌సీ సభ్యురాలు గడ్డం భవాని, ఆర్‌పీ రజిత, మున్సిపల్ జవాన్ రమేష్, శైలజ, షబానా, బానోత్ బేబి, రాణి, మౌనిక, ప్రమీల, హైమ, రున్వాల్ దివ్య, నాగజ్యోతి, తల్లులు, కిశోర బాలికలు, పిల్లలు పాల్గొన్నారు.

బోరుబావి పనులు ప్రారంభం

చెన్నారావుపేట : మండలంలోని లింగాపురం గ్రామంలో బాలవికాస సహకారంతో బోరు బావి ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తప్పెట రమేష్ అన్నారు. ఈ మేరకు బోర్ పనులు సోమవారం ఆయన ప్రారంభించారు. ప్రజల నీటి అవసరాల కోసం పోచమ్మ దేవాలయం, యాదవ కాలనీలో, మేగ్య తండాలో బోరు బావులు వేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్వేత, వార్డు సభ్యులు సంధ్య, రమాదేవి, కొంరమ్మ, విజయ, శంకర్‌లింగం, శ్రీను, మేర్గు యాకయ్య, కుమారస్వామి, అశోక్, బాల వికాస ప్రతినిధులు కిషన్, సంపత్, విమల్, మహిళలు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బంది కలిగించొద్దు



చెన్నారావుపేట : ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాన్ని ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలీల సంఖ్యను పెంచామన్నారు. కాంటా నిర్వహించిన ధాన్యాన్ని వెంటవెంటనే మిల్లులకు తరలించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో డైరెక్టర్ రాజు, మహేందర్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

చెక్కుల పంపిణీ



చెన్నారావుపేట : మండలంలోని పలు గ్రామాలకు చెందిన బాధితులకు సోమవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సర్పంచ్ మల్లయ్య పంపిణీ చేశారు. జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్ రఫీ, సర్పంచ్ అనుముల కుమారస్వామి, ప్రదీప్‌కుమార్, బోడ బద్దునాయక్, కందకట్ల సాంబయ్య, లాల్‌నాయక్, కిషోర్ ఉన్నారు.

మహిళలకు చీరలు..

రాయపర్తి : మండలంలోని సీఏలతో పాటు కుట్టుశిక్షణ పొందుతున్న మహిళలకు ఎర్రబెల్లి దయాకర్‌రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏపీఎం పులుసు అశోక్‌గౌడ్, వీఓఏలు, ట్రెయినర్లు తదితరులు పాల్గొన్నారు.

అభినందన

పర్వతగిరి : మండలంలోని చింతనెక్కొండ గ్రామంలోని విజ్ఞాన భారతి హైస్కూల్‌కు చెందిన 4వ తరగతి విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులై వివిధ గురుకులాల్లో సీట్లు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అక్కినపల్లి సతీష్‌కుమార్ సోమవారం విద్యార్థులను అభినందించారు.

బడులు తెరిచేనాటికి కష్టమే.!


కాట్రపల్లిలో స్లాబ్‌కే పరిమితమైన అదనపు తరగతి గది


మొండ్రాయి ఉన్నత పాఠశాలలో పిల్లర్లకే పరిమితమైన మరుగుదొడ్ల నిర్మాణం

అసంపూర్తిగా 'మనఊరు-మనబడి' పనులు

- పట్టించుకోని అధికారులు, పాలకులు
- ఈ నెల 12న తెరచుకోనున్న పాఠశాలలు

సంగెం : అధికారుల పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో విద్యార్థులకు శాపంగా మారనుంది. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యనందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు-మన బడి కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలకు భారీగా నిధులు మంజూరు చేసింది. మొదటి విడత ఎంపికైన పాఠశాలల్లో నిబంధనల ప్రకారం గత ఫిబ్రవరి నాటికి పనులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీచేశారు. కిందిస్థాయి అధికారులతో పాటుగా కలెక్టర్, డీఈఓ, అదనపు కలెక్టర్ సైతం పాఠశాలలను సందర్శించి పర్యవేక్షించారు. గడువు ముగిసి నాలుగు నెలలు గడిచినప్పటికీ, మరోవారం రోజుల్లో పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయి. పనులు పూర్తి కాకపోవడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకనే కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు తీవ్ర జాప్యం చేస్తున్నారని ఆందోళన చెందుతున్నారు.

పునాదులకే పరిమితమైన మరుగుదొడ్లు..

మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మొత్తం 2,650 మంది విద్యార్థులు ఉండగా వీరిలో 1,430 మంది బాలికలు, 1,220 మంది బాలురున్నారు. మొండ్రాయి ప్రభుత్వ పాఠశాలలో 245 మంది విద్యార్థులు, 16 మంది ఉపాధ్యాయులున్నారు. వీరిలో 112 మంది బాలికలు, 6గురు మహిళ ఉపాధ్యాయులున్నారు. గతంలో ఉన్న ఆరు మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరుకున్నాయని కూల్చి వేసి ఈ ఏడాది ఫిబ్రవరిలో పునాదులు తవ్వి పిల్లర్లు నిలిపి అలాగే వదిలివేశారు. నేటికి తిరిగి పనులు చేపట్టలేదు. ఇది ఉదాహరణ మాత్రమే. తీగరాజుపల్లిలో అదనపు తరగతి గది ఇంకా ప్రారంభించలేదు. కాట్రపల్లిలో స్లాబ్‌కే పరిమితం. కాపులకనిపర్తిలో పనులు అసలే మొదలు పెట్టనేలేదు. రామచంద్రాపురం, పల్లారుగూడ, మొండ్రాయి ప్రాథమిక పాఠశాలల్లో పూర్తి కాగా మొండ్రాయితో పాటుగా సంగెం, కాట్రపల్లి, ఆశాలపల్లి, గవిచర్ల, లోహిత, తీగరాజుపల్లి, ఎల్ఎల్ తండా పాఠశాలల్లో టాయిలెట్ల నిర్మాణం నిలిచిపోయింది. పాఠశాలలు తెరిస్తే మూత్రశాలలు, మరుగు దొడ్లు లేక విద్యార్థులు, ఉపాధ్యాయయులు అవస్థలు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతేగాక మంజూరైన 17 పాఠశాలల్లో ఒక విద్యుత్ పనులు మినహా రంగులు, తాగునీరు, మేజర్, మైనర్ మరమ్మతులు, డైనింగ్ హాళ్లు, వంట గదులు వంటి నిర్మాణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి, ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మన ఊరు-మన బడి పథకంలో మంజూరైన పనులు పూర్తి చేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా కృషి చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

త్వరగా పూర్తి అయ్యేలా చూస్తాం..



మండలంలో మన ఊరు-మన బడి పనులు మందకొడిగా సాగుతున్నాయి. పాఠశాలల పునఃప్రారంభం దగ్గర పడింది. ముఖ్యంగా మూత్రశాలలు, మరుగుదొడ్లు పూర్తి కాకపోవడం వల్ల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఇబ్బందులు ఎదురవుతాయి. సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులు త్వరగా పూర్తి అయ్యేలా చూస్తాం.

– నక్క విజయ్‌కుమార్, ఎంఈఓ, సంగెం

పేదల గుడిసెలకు పట్టాలు ఇవ్వాలి

తహసీల్ ఎదుట సీపీఎం నాయకుల ధర్నా


వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

నర్సంపేట రూరల్ : పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి చింత మల్ల రంగయ్య అన్నారు. నర్సంపేట మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం నాయకులు ధర్నా చేపట్టిన అనంతరం వినతిపత్రాన్ని ఆర్ఐ రజాక్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నర్సంపేట పట్టణంలోని 601/1 ప్రభుత్వ భూమిలో పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని, 25ఎకరాల భూమి అయిన బైరబోయిన వెంకటయ్యకు అసైన్డ్ చేసి ప్రభుత్వ భూమిని పీఓటీ యాక్టు ప్రకారం ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు హన్మకొండ శ్రీధర్, గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, హన్మకొండ సంజీవ, సతీష్, ఫరిదా, విజయ, స్వప్న, జగన్నాథం, కార్తీక్, ప్రవళిక, బాబు, ఇంద్ర, నాగమణి, లక్ష్మి, యాకలక్ష్మి పాల్గొన్నారు.

ఆర్థికసాయం



వర్ధన్నపేట : మండలంలోని ల్యాబర్తి గ్రామానికి చెందిన పోలెపాక దిలీప్(40) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. పేదరికంలో ఉన్న బాధిత కుటుంబానికి ల్యాబర్తి గ్రామానికి చెందిన మిత్రమండలి సభ్యులు తమ వంతు సాయంగా సోమవారం రూ.10 వేలు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

పర్వతగిరిలో..

పర్వతగిరి : మండలంలోని చింతనెక్కొండ గ్రామానికి చెందిన పొంగు చిన్నమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. కాగా సర్పంచ్ గటిక సుష్మ సోమవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.

అంత్యక్రియలకు సాయం

గీసుకొండ : మండల కేంద్రానికి చెందిన కంత్రి మల్లయ్య అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. మృతుడికి ఎవరు లేకపోవడంతో అంత్యక్రియల కోసం అదే గ్రామానికి చెందిన స్టేట్ బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ రూ.5వేల ఆర్థికసాయం చేశారు. ఈ సాయాన్ని సర్పంచ్ దౌడు బాబు, గ్రామస్తులు బంధువులకు అందించారు.

పరామర్శ

సంగెం : మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కాగితాల రాజు ఇటీవల మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబాన్ని సోమవారం బీజేపీ పరకాల ఇన్‌చార్జ్ డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి పరామర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుట్టి కుమారస్వామి, బీజేపీ నాయకులు దేవేందర్‌రెడ్డి, వెంకన్న, శేషాద్రి, కృష్ణ, శ్రీను, దయాకర్, స్వామి, రాంబాబు, సురేష్, వీరన్నతో పాటు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి


నర్సంపేట: మొక్క నాటుతున్న ఏసీపీ సంపత్‌రావు


గీసుకొండ: ప్రతిజ్ఞ చేస్తున్న సర్పంచ్, బాధ్యులు

నర్సంపేట : పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని నర్సంపేట ఏసీపీ సంపత్‌రావు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఏఎస్ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ, స్వయంకృషి స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఏసీపీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాలి, నీరు, భూమిని కలుషితం చేయకుండా అన్నిరకాల కాలుష్య నివారణకు మొక్కలు నాటి సంరక్షించడమే సరైన మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ వేత్త గోకా రామస్వామి, ఆయా సంస్థల బాధ్యులు ఎర్రబోయిన రాజశేఖర్, బెజ్జంకి ప్రభాకర్, మైసా వసంత, ఫారెస్ట్ రిటైర్డ్ డీఆర్‌ఓ కుమారస్వామి, కల్వచర్ల సాంబయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ రక్షణకు కృషిచేస్తాం..

గీసుకొండ : 'పర్యావరణాన్ని రక్షించడానికి అనుగుణంగా తమ జీవితంలో ప్రతీ రోజును మార్చుకుంటాం.. తమ కుటుంబ సభ్యులను, స్నేహితులను, ఇతరులను ఆ దిశగా పయనించే విధంగా అవగాహన కల్పిస్తాం' అని మరియపురం గ్రామస్తులు ప్రతిజ్ఞ చేశారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సర్పంచ్ అల్లం బాలిరెడ్డి ఆధ్వర్యంలో జీవ వైవిధ్య కమిటీ ప్రతిజ్ఞ చేయించారు. పంచాయతీ కార్యదర్శి స్వప్న, కమిటీ కన్వీనర్ లలిత, సభ్యులు పాల్గొన్నారు.

అంజన్‌కుమార్‌కు సన్మానం


అంజన్‌కుమార్ యాదవ్‌ను సన్మానిస్తున్న రవి

సంగెం : వరంగల్ నగరానికి వచ్చిన మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు అంజన్‌కుమార్ యాదవ్‌ను బీసీ సెల్ మండల అధ్యక్షుడు గోపతి రవియాదవ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం అంజన్‌కుమార్ శాలువాతో సన్మానించారు. రవి యాదవ్ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

పాలకుల వైఫల్యంతోనే రైలు ప్రమాదం


బహిరంగ సభ వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న చెన్నకేశవులు తదితరులు

నెక్కొండ : పాలకుల వైఫల్యంతోనే రైలు ప్రమాదాలు జరుగుతున్నాయని సీపీఐ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు ఆరోపించారు. మండలంలోని పనికర గుట్ట సమీపంలో సీపీఐ ఆధ్వర్యంలో వెలసిన గుడిసెల ప్రాంతంలో సోమవారం సీపీఐ ప్రజా గర్జన మహాసభ వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి, మాట్లాడారు. ఒడిశాలో మూడు రైళ్లు ఢీకొని వందలాది మంది మృతి చెందారని, దీనికి కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమన్నారు. మృతుల కుటుంబాలకు రూ.30 లక్షల ఎక్స్‌గ్రేషియా, రైల్వే శాఖలో ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారికి జీవనోపాధి కల్పించి ఆదుకోవాలని, రూ.10 లక్షల ఆర్థికసాయం అందించాలని ఆయన పేర్కొన్నారు. అలాగే ఈ నెల 11న కొత్తగూడెంలో జరుగనున్న సీపీఐ ప్రజా గర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మేర్గు మల్లయ్య, మైదం యాకయ్య, ముదుసు లక్ష్మీనర్సింహస్వామి, బక్కి నర్సయ్య, సింగం లక్ష్మి, రషియా, అఫ్జల్, బోగి వెంకన్న, నిమ్మ లచ్చమ్మ, బానోత్ సుమన్, రజిత, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అభివృద్ధి సాధించాలి

ఎమ్మెల్యే అరూరి రమేశ్


జ్యూట్ బ్యాగ్ తయారీ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అరూరి రమేష్ తదితరులు

వర్ధన్నపేట : మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి ఆర్థికంగా పరిపుష్టి పొందాలని ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. సోమవారం మండలంలోని ల్యాబర్తి రైతువేదికలో ఏర్పాటు చేసిన ఉచిత జ్యూట్ బ్యాగ్‌ల తయారీ శిక్షణ కేంద్రాన్ని రమేశ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన తర్వాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో మహిళలు ఎంతో పురోగతి సాధించారన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ సంపత్‌రావు, ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం భిక్షపతి, సర్పంచ్ పస్తం రాజు, ఎంపీటీసీ అన్నమనేని ఉమ, పీఏసీఎస్ చైర్మన్ కొడగాని రాజేష్‌ఖన్నా, మార్కెట్ కమిటీ చైర్మన్ కమ్మగోని స్వామిరాయుడు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

కట్టలపై సంబురాలకు సిద్ధం కావాలి


దుగ్గొండి: మాట్లాడుతున్న డీఈ రామకృష్ణ

దుగ్గొండి : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఈనెల 8న ఆయా గ్రామాల్లోని చెరువు కట్టలపై సంబరాలు నిర్వహించుకోవాలని సాగు నీటిశాఖ డీఈ రామకృష్ణ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో చెరువు కట్టలపై సంబరాల నిర్వహణ కోసం సోమవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆయకట్టు దారులు, మత్స్యకారులు చెరువుపై ఆధారపడి జీవనం సాగిస్తున్న ప్రతి ఒక్కరూ ఉత్సవాలకు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీధర్‌గౌడ్, ఏఓ దయాకర్, ఏఈలు వెంకటేశ్వర్లు, సతీష్, ఏపీఎం రాజుకుమార్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

చెరువుల పండుగను విజయవంతం చేయాలి

సంగెం : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించ తలపెట్టిన ఊరురా చెరువుల పండుగను విజయవంతం చేయాలని ఎంపీపీ కళావతి పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, అధికారులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో చెరువుల పండుగను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు, ఇన్‌చార్జ్ తహసీల్దార్ రాజేశ్వర్‌రావు, ఎంపీఓ కొమురయ్య, ఐబీ అధికారులు హమీద్, సాయిరాజ్, ఏపీఎం కిషన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తిలో..

రాయపర్తి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ, ఎంపీడీఓ కిషన్ కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ తుల రామ్మోహన్, ఎంఈఓ రంగయ్య, ఐబీఏఈ బాలదాసు, ఏఓ గుమ్మడి వీరభద్రం పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

రేషన్‌డీలర్లకు గౌరవ వేతనం ఇవ్వాలి


మాట్లాడుతున్న రేషన్‌డీలర్లు

రాయపర్తి : తమకు గౌరవ వేతనం ఇవ్వాలని రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు ఎనగందుల ఉపేందర్, కార్యదర్శి తాటికాయల భాస్కర్ డిమాండ్ చేశారు. సోమవారం మండలకేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ కుసుమ సత్యనారాయణకు రేషన్‌డీలర్లు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రేషన్‌డీలర్లు లింగ్యానాయక్, నాగపురి యశోదసోమయ్య, మత్తగజం పంచాక్షరి, గడ్డం యాకాంతం, అనిల్‌కుమార్, డెక్క రాజశేఖర్, వళపాక యాకయ్య, చిన్నపాక యాకయ్య, దీకొండ రమేష్, ఎం రవి, వెంకటయ్య, మమత, కొంరయ్య, పీర్య, ప్రభాకర్, నర్సయ్య, ఎల్లయ్య, రాజేశ్వర్‌రావు, పరకాల నాగరాజు, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

లీకేజీలతో తాగునీరు వృథా

పట్టించుకోని అధికారులు, పాలకులు


లీకేజీతో వృథాగా పోతున్న తాగునీరు

నర్సంపేట రూరల్ : లీకేజీతో తాగునీరు వృథాగా పోతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. గుంతల్లో నీరు నిలవడంతో దోమలు వ్యాప్తి చెంది అనారోగ్యాల బారిన పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు.. నర్సంపేటలోని సర్వాపురం గ్రామ 4, 5వ వార్డుల్లో నల్లా నీరు లీకేజీతో తాగునీరంతా వృథాగా పోతుంది. దీంతో నల్లా చివరి పాయింట్‌కు నీరురాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇదే విషయంపై పలుమార్లు వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదు. చివరకు లీకేజీలను గుర్తించి తవ్వకాలు చేసిన మరమ్మతులు చేయకుండానే అలాగే వదిలేశారు. దీంతో రోడ్డు పక్కనే గుంతలుగా మిగిలాయి. రాత్రివేళల్లో ప్రమాదవశాత్తు అందులో పడిపోయే ప్రమాదం ఉన్నప్పటికి ఎవరు పట్టించుకోవడంలేదు.

వర్షాకాలం సమీపిస్తోంది

అధికారులు ఇంటి ఆవరణలో నీటినిల్వ లేకుండా చూసుకోవాలని, దోమలు వ్యాప్తి చెందితే రోగాల బారిన పడతారని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు.. కానీ నల్లా లీకేజీతో వృథాగా పోతున్న గుంతల్లో నిలుస్తున్న నీటిని మాత్రం పట్టించుకునే వారే లేదని ప్రజలు వాపోతున్నారు. మరమ్మతులు చేయించాల్సిన అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి

చెన్నారావుపేట : బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని, బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని గ్రామాలలో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా చెన్నారావుపేట పీఎస్ హెచ్ఎం మల్లయ్య మాట్లాడుతూ.. ఆంగ్లభాషలో విద్యను అందిస్తున్నామని, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యాబోధన ఉంటుందన్నారు. అంతేకాకుండా చిన్నారులకు మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయం రాగిజావ, సాయంత్రం స్నాక్స్ అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషోర్, ఇంద్రసేనారెడ్డి, సూరయ్య, చిన్నారులు ఉన్నారు.


చెన్నారావుపేట: బడిబాటలో ఉపాధ్యాయులు


ఖానాపురం: బుధరావుపేటలో..

కొనసాగుతున్న 'బడిబాట'

ఖానాపురం : మండలంలోని అన్ని గ్రామాల్లో బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు ఇంటింటికి తిరుగుతూ తల్లిదండ్రులు, విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు పాఠశాలల ఆధునీకరణపై వివరిస్తున్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచుకోవడానికి ఉపాధ్యాయులు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు.

బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి

పర్వతగిరి : బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని స్కూల్ చైర్మన్ సుధాకర్, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్‌సర్వర్ అన్నారు. ఈ మేరకు మండలంలోని దౌలత్‌నగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, స్కూల్ చైర్మన్, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు సోమవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వర్ధన్నపేట : మండలంలోని నల్లబెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-03 పదో తరగతి(టైటాన్ బ్యాచ్) చదివిన పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఆనాటి గురువులను విద్యార్థులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. నల్లబెల్లి గ్రామానికి చెందిన విద్యార్థులతో పాటు ఉప్పరపల్లి, అనంతారం గ్రామాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు యూసిఫుద్దీన్, సీఈటీ రఘువీర్, దుర్గయ్య, దయాకర్, రత్నం, రమేష్‌బాబు, ప్రవీణ్‌కుమార్, పూర్వ విద్యార్థులు దయాకర్, సతీష్, సంతోష్, రమేష్, రాంబాబు, రాజు, మహేశ్వరి, రాణి, రమ తదితరులు ఉన్నారు.